నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వనపర్తి

మంగళవారం 21 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 21, 2023 | WANAPARTHY | పేజీలు PAGES : 12


# ప్రచార హోరు

- జిల్లా వ్యాప్తంగా బీఆర్‌ఎస్ అభ్యర్థుల ఇంటింటి ప్రచారం
- ఓట్లు అభ్యర్థిస్తూ.. మ్యానిఫెస్టో వివరిస్తూ..
- ప్రజల బ్రహ్మరథం

లోపలి పేజీల్లో..



వనపర్తి తాసీల్దార్ కార్యాలయంలో ధరణి రిజిస్ట్రేషన్లు చేస్తున్న అధికారులు (ఫైల్)

క్షణాల్లో రిజిస్ట్రేషన్.. నిమిషాల్లో మ్యుటేషన్.. ఇది ధరణి ప్రత్యేకం.. ఇంత మంచి పోర్టల్‌ను తొలగించి.. పాత పటేల్, పట్వారీ వ్యవస్థను తీసుకొస్తామని కాంగ్రెస్ నేతలపై వ్యాఖ్యలపై రైతులు కన్నెర్ర చేస్తున్నారు. మళ్లీ పాత పద్ధతిని తీసుకొస్తామని చేస్తున్న ప్రకటనలతో ఆందోళన చెందుతున్నారు. మా భూములు లాక్కోవాలని.. హక్కులు హరించాలని చూస్తే సహించేది లేదని, ఓటుతో బుద్ధి చెబుతామని కర్షకులు ముక్తకంఠంతో చెబుతున్నారు. పహాణీ, ఆర్వోఆర్ నకలు పుట్టించి మా భూములపై బినామీలు రుణాలు తీసుకొని కష్టాల పాలు చేసిన వ్యవస్థ మాకొద్దంటూ నినాదిస్తున్నారు. మళ్లీ పాత వ్యవస్థ తెచ్చి పహాణీలో 56 కాలమ్స్ చేరుస్తామని చెబుతున్న ప్రకటనలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్నది. దీంతో దళారులు పుట్టుకొస్తారని.. లంచాలు ఇవ్వందే పనులు జరగవని అభిప్రాయపడుతున్నారు. గతంలో రెవెన్యూ అధికారులతో అన్నదాతలు పడిన కష్టాలను గుర్తు చేసుకుంటున్నారు. ధరణితో మా భూములు మాకు దక్కాయని.. అమ్మాలన్నా కొనుగోలు చేయాలన్నా నిమిషాల్లో పని పూర్తవుతుందని.. మా భూముల వివరాలు సెల్‌ఫోన్లలో చూసుకుంటున్నాం.. అలాంటి వ్యవస్థను బంగాళాఖాతంలో వేస్తామని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు చేయడం సబబు కాదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- మహబూబ్‌నగర్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

# ధరణిపై అక్కసు

- పటేల్, పట్వారీ వ్యవస్థకు కాంగ్రెస్ బీజం
- అదే జరిగితే మళ్లీ లంచాల రాజ్యమే..
- రైతుల నోట్లో మట్టికొట్టేందుకు స్కెచ్
- భూములు లాక్కోవాలని కుట్ర
- కాంగ్రెస్ నేతలపై రైతన్న కన్నెర్ర

వివరాలు 6లో..

- సాగుకు 3 గంటల కరెంటే చాలంటూ టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అహంకారపు మాటలపై కన్నెర్ర




# కాంగ్రెస్ కడుపు మంట

- తిప్పికొట్టాలంటున్న కర్ణాటక రాష్ట్ర రైతులు
- కాంగ్రెస్ పాలనొస్తే ఘోస తప్పదని హెచ్చరిక

- ఎన్నికల వేళ రైతులను కించపర్చేలా వ్యాఖ్యలు
- మాటలపై రైతుల్లో కట్టలుతెంచుకున్న ఆగ్రహం
- 10హెచ్‌పీ బోరు మోటర్లు బిగిస్తే ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయంటున్న సన్న, చిన్నకారు కర్షకులు
- విద్యుత్ కష్టాలు తెచ్చేందుకే కుట్ర అంటూ ఎక్కడికక్కడ నిలదీత



7వ పేజీలో

బీఆర్‌ఎస్ ప్రభుత్వం వ్యవసాయానికి నిరంతరంగా కరెంట్ ఇస్తుంటే.. కాంగ్రెస్‌కు మాత్రం కడుపు మండుతున్నది. 24 గంటలు దండగ.. 3 గంటలే చాలంటూ టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలపై ఉమ్మడి జిల్లా రైతన్నలు భగ్గుమంటున్నారు. 10 హెచ్‌పీ బోరు మోటర్లను వాడితే ఎన్ని ఎకరాలకైనా నీరు పారించవచ్చని చెబుతున్న ఉచిత సలహాలు కాక పుట్టిస్తున్నాయి. ఎన్నికల ముందే ఆ పార్టీ రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుండటంతో తర్వాత సంగతేమిటని గ్రామాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. ఏ రైతును కదిలించినా వారి తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టెన్ హెచ్‌పీ మోటర్లు ఒకేసారి నడిస్తే ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయని, సబ్‌స్టేషన్లలో బ్రేక్‌డౌన్లు ఖాయమని ఎలక్ట్రిసిటీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అంటున్నారు. పక్క రాష్ట్రం కర్ణాటకలో హస్తం ప్రభుత్వ పాలన కళ్లారా చూస్తున్న అక్కడి ప్రజల నుంచి వ్యతిరేకత మొదలైంది. అయితే తెలంగాణలోనూ పాగా వేయాలని కుట్ర రాజకీయం చేస్తుండడంతో తగిన బుద్ధి చెబుతామని ఇక్కడి కర్షకులు ముక్తకంఠంతో హెచ్చరిస్తున్నారు. అసలు వ్యవసాయం గురించి తెలుసా? ఏ రైతయినా పది హార్స్‌పవర్ మోటర్ ఎందుకు పెట్టుకుంటాడా? అని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి వాళ్లకు అధికారం అప్పగించామా.. ఇక మా బతుకులు ఆగమే అని ఆలోచన చేస్తున్నారు.

- మహబూబ్‌నగర్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

- వాల్మీకి బోయలకు అన్యాయం చేసిందే కాంగ్రెస్సే..
- అభివృద్ధి కళ్ల ముందే ఉంది..ఆశీర్వదించండి
- వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి
- నా ప్రాణం ఉన్నంత వరకు గోపాల్‌పేటను మరిచిపోను : మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి

12

# ప్రజా సర్కారును కాపాడుకోవాలి



గోపాల్‌పేట మండలంలో ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

# కొత్తకొత్తగా..

- నూతన ఓటరు కార్డుల పంపిణీ
- తపాలా శాఖ ద్వారా ఇంటికే కార్డులు
- పోలింగ్‌కు ఇక 9 రోజులే గడువు
- ఓటు ప్రాధాన్యతను తెలిపేలా ప్రచారం
- పోలింగ్ స్లిప్పులు పంపిణీ చేస్తున్న బీఎల్‌వోలు
- నేడు, రేపు ఇంటి నుంచే ఓటు వినియోగించుకోనున్న 80 ఏండ్ల వృద్ధులు, దివ్యాంగులు

5

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా అధికార యంత్రాంగం ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపడుతున్నాయి. కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్న యువత పాటు చిరునామా, ఫొటో లాంటి మార్పులు చేసుకున్న వారికి సహితం ఈసీ ముద్రించిన కొత్త గుర్తింపు కార్డులను జారీ చేస్తున్నది. వీటిని ఓటర్లకు వెంటనే చేరేలా తపాలా శాఖ సేవలను వినియోగించుకుంటుంది. కాగా నియోజకవర్గంలో 5,529 మంది కొత్త ఓటర్లుగా నమోదయ్యారు. 80 ఏండ్లు దాటిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దే ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది. నియోజకవర్గంలో మొత్తం 437 మంది ఇంటి వద్దే నుంచి మంగళ, బుధవారాల్లో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. బీఎల్‌వోలు ఇంటింటికీ తిరుగుతూ పోలింగ్ సిప్లలను పంపిణీ చేస్తున్నారు.

-వనపర్తి, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ)